క్లుప్తంగా

14 నుంచి ముందూరులో అఖిల భారత మహాసభలు



ముందూరులోని యాజ్ఞ వల్క్య రాజాశ్రమంలో మాట్లాడుతున్న పీఠాధిపతులు

పెదవేగి : పెదవేగి మండలం ముందూరులోని యజ్ఞ వాల్క్య రాజాశ్రమంలో ఈనెల 14, 15, 16వ తేదీల్లో 66వ వార్షికోత్సవ అఖిల భారత మహాసభలను నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయినట్టు ఆశ్రమం పీఠాధిపతులు శ్రీకృష్ణ చరణానంద భారతి స్వామి తెలిపారు. శుక్రవారం యాజ్ఞ వల్క్య రాజాశ్రమంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెదవేగి మండలం ముందూరులో 1958లో ప్రబోధానంద గిరి స్వామి ఈ ఆశ్రమం ఏర్పాటు చేశారని, అప్పటి నుంచి ఏటా అఖిల భారత మహాసభలను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ మహాసభల్లో దేశవ్యాప్తంగా పీఠాధిపతులు, మఠాధిపతులు, ఆశ్రమాధిపతులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిత్స్వరూపానంద స్వామి, పరమానంద స్వామి పాల్గొన్నారు.

రైతులు ఆర్థిక పరిపుష్టిని సాధించాలి

పెదవేగి : నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకుని సాగు చేపట్టి రైతులు ఆర్థికంగా పరిపుష్టిని సాధించాలని దెందులూరు నియోజకవర్గ మార్కెట్ యార్డ్ మెంబర్ ముస్సె అన్నారు. పెదవేగి మండలం బెత్తవరంలో రైతు బి నాగాంజనేయులు పండించిన వివంట సీడ్స్ వారి హైబ్రిడ్(నామన్-05) పుచ్చకాయల పంటను రైతులు, వివంట సిబ్బంది పరిశీలించారు. ఈ సందర్భంగా కంపెనీ వారు రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో రైతు మాట్లాడుతూ, రైతులు నాణ్యమైన గింజలను ఎంపిక చేసుకున్నప్పుడే లాభాలు వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ముస్సె శ్రీను, వివంట సీడ్స్ కంపెనీ రీజినల్ మేనేజర్ కిషోర్, సీడ్ డిస్ట్రిబ్యూటర్ పి వెంకటేశ్వరరావు, తేజ, డీలర్ ప్రసన్నకుమార్, రైతులు బి ఆంజనేయులు, నవీన్, బొల్లి లక్ష్మణరావు, రాఘవేంద్ర పాల్గొన్నారు.

శబరిమలకు పయమైన మాలధారులు



భీమడోలులో శాస్త్రోక్తంగా పూజలు చేసి శబరిమలకు పయమైన మాలధారులు

భీమడోలు: భీమడోలు ప్రసిద్ధ అయ్యప్ప స్వామి ఆలయంలో అయ్యప్ప మాలధారుల ఇరుముడుల ధారణ మహోత్సవం శుక్రవారం వైభవంగా నిర్వహించారు. శబరిమల స్వామి దర్శనానికి అయ్యప్ప భక్తులు ఇరుముడుల ధరించి పయనమయ్యారు. ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు దత్తాడ శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో గురుస్వాములు అల్లూరి రాఘవేంద్ర రావు, సవలం నాని నేతృత్వంలో మాలధారులు పూజలు చేశారు. భక్తులకు అన్న సమారాధన నిర్వహించారు. పెద్దలు గోపాలపురం బాబూరావు స్వామి, మడికే అయ్యప్ప, గంధం భాస్కరరావు, భక్తులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వం ఏర్పాట్లు



ధాన్యం తేమశాతం యంత్రాన్ని పరిశీలిస్తున్న వ్యవసాయశాఖ అధికారి హబీబ్ బాషా

ఉంగుటూరు: జిల్లా వ్యవసాయ శాఖ అధికారి హబీబ్ బాషా ఉంగుటూరులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా తేమ శాతం పరీక్షించే యంత్రం పనితీరును రైతులకు తెలియజేశారు. ధాన్యం సేకరణ విధానాన్ని వివరించారు. ధాన్యాన్ని కొనుగోలుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందని వివరించారు. వాహనాలు, సంచులు అందుబాటులో ఉంచాలని మండల స్థాయి అధికార్లను ఆదేశించారు. మండల వ్యవసాయ అధికారి బాలిన వెంకటేష్, టెక్నికల్ సహాయకుడు ఎస్ ప్రవీణ్, రైతులు, ఏఏలు పాల్గొన్నారు.

వైభవంగా వసంత నవరాత్రి పూజలు

గణపవరం: సరిపల్లె సఖ్యాభివర్ధక నిలయంలోని వేద పాఠశాలలో గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 104వ శ్రీవసంత నవరాత్రి మహోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం సీతారామచంద్ర లక్ష్మణస్వాముల స్వర్ణ విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలువురు దంపతులు పాల్గొన్నారు. అనంతరం అన్నసమారాధన నిర్వహించారు. బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు క్రొవ్విడి సూర్యనారాయణ, కె.సుబ్బరాజు, కె.సత్యనారాయణమూర్తి, కె.వి శారద పాల్గొన్నారు.

పేద వర్గాల ఆర్థికాభివృద్ధికి జగన్ కృషి



కాకర్లమూడిలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే వాసుబాబు



ఆంజనేయనగరంలో ప్రచారం చేస్తున్న సర్పంచ్ షేక్ రహీమాబేగం హసేనా, ఎంపీటీసీ అంబటి దేవి ప్రసాద్

- కాకర్లమూడిలో పర్యటించిన ఎమ్మెల్యే వాసుబాబు
- పోలసానిపల్లిలో వైఎస్సార్ సీపీ నాయకుల ప్రచారం

ఉంగుటూరు: రెండు ఓట్లు ఫ్యాను గుర్తుకు వేసి ప్రజలంతా వైఎస్సార్ సీపీకి మద్దతు పలకాలని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. శుక్రవారం ఉంగుటూరు మండలం శివారు గ్రామాలైన కాకర్లమూడి, వీపీ పురం గ్రామాల్లో మన ఊరికి, మన వాసన్న కార్యక్రమంలో వాసుబాబు ఓట్లు అభ్యర్థించారు. వైఎస్సార్ సీపీ గత అయిదేళ్లలో చేసిన, అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి వివరించారు. ఎన్నో సంక్షేమ పథకాలు అమలుచేసి ఆర్థికంగా పేద వర్గాల అభివృద్ధికి సీఎం జగన్ కృషి చేశారని వివరించారు. ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానం సభ్యుడు గాదిరాజు సుబ్బరాజు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ మరడ మంగరావు, ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి, జెడ్పీటీసీ కొరిపల్లి జయలక్ష్మి, ఏ ఎంసీ మాజీ చైర్మన్ మరడ రమావతి, మండల నాయకులు యెలిశెట్టి పాపారావు బాబ్జి, పుప్పాల గోపి, కాకర్లమూడి, వీపీపురం నాయకులు కూనపోతురాజు, వుర్రింకల బుజ్జి, మదా ప్రసాదు, విడవల్లి బాబు, యవడల్లి లక్ష్మీనారాయణ, గుర్రం బాలాజీ, దానం వరదరాజు, చోడబత్తుల నాగరాజు పాల్గొన్నారు.

పోలసానిపల్లిలో ఎన్నికల ప్రచారం

భీమడోలు: ఐదేళ్లలో వైఎస్ జగన్ చేసిన సంక్షేమాభివృద్ధి వైఎస్సార్ సీపీ గెలుపునకు సోపానాలంటూ పోలసానిపల్లిలోని ఆంజనేయనగరంలో శుక్రవారం పార్టీ నాయకులు ఇంటింటి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. పోలసానిపల్లి సర్పంచ్ షేక్ రహీమాబేగం హసేనా, ఎంపీటీసీ అంబటి దేవి ఆధ్వర్యం వహించారు. ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు, ఏలూరు ఎంపీ అభ్యర్థి కారుమూడి సునీల్ యాదవ్‌కు ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి భారీ మెజార్టీ అందించాలని కోరారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను అందించారు. పోలసానిపల్లిలో ఇంటింటి ప్రచారం నిర్వహించిన నవరత్న పథకాలను ప్రజలకు వివరించారు. వైఎస్సార్ సీపీకి ఘన విజయం అందించాలని ప్రజలను కోరారు. జిల్లా ఎస్సీ సెల్ జాయింట్ కార్యదర్శి అంబటి నాగేంద్ర ప్రసాద్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మదర్ థెరిస్సా సేవలు ప్రపంచానికి ఆదర్శం



మసీదుపాడులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి

దెందులూరు: మదర్ థెరిస్సా సేవలు ప్రపంచానికి ఆదర్శమని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. శుక్రవారం రాత్రి మసీదుపాడులో సర్పంచ్ కోటే నాగమల్లేశ్వరి కుమార్, మదర్‌థెరిస్సా యూత్, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ యూత్, ఫిషర్‌మెన్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో మదర్‌థెరిస్సా 7వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి, పార్టీ దెందులూరు మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని, కామా కుమార్‌బాబు, మదర్‌థెరిస్సా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్‌ను కట్ చేసి చిన్నారులకు, గ్రామస్తులకు పంచారు. మదర్ థెరిస్సా యూత్ కమిటీ అభివృద్ధికి ఎమ్మెల్యే రూ. 25 వేలు విరాళం అందించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఏనుగు వీరాంజనేయులు, ఎంపీటీసీలు సువ్వా ప్రభుదాసు, ఏనుగు అంజలి ప్రసాద్, పార్టీ నాయకులు వీరంకి సత్యనారాయణ, మాగంటి కృష్ణమోహన్, మోర్ల సుబ్బారావు, మసీదుపాడు మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షల్లో సత్తా చాటిన విద్యార్థులు



ఉత్తీర్ణులైన నారాయణపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో అధ్యాపకులు

ఉంగుటూరు: నారాయణపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ పరీక్షల్లో సత్తా చాటారు. కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విద్యార్థి అజయరాజు 985 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరంలో 64 మంది విద్యార్థులకు 44 మంది ఉత్తీర్ణత సాధించారు. ప్రథమం సంవత్సరం విద్యార్థులు 70మందికి 42 మంది ఉత్తీర్ణులయ్యారు. బైపీసీలో ద్వితీయ సంవత్సరంలో జి.హాసిని 931 మార్కులు సాధించి ప్రథమంలో నిలిచారు. సీఈసీలో పి.భారతి (901) మార్కులు, పి.సంగీత హెచ్ఈసీ (857). ప్రథమ సంవత్సరంలో విజయరాజు ఎంపీసీలో (435), సీఈసీలో పి.సంధ్య (474), బైపీసీలో హర్షిత (400), సీఈసీలో ప్రసాదు (456), హెచ్ఈసీలో (337) మార్కులు సాధించారని ప్రిన్సిపాల్ బీవీ శ్రీనివాస్ తెలిపారు. వీరందరిని శుక్రవారం కళాశాలలో ప్రిన్సిపాల్, అధ్యాపకులు అభినందించారు.



అజయరాజు (ఎంపీసీ, 985)



కె.రవికుమార్ (941)

ఇంటర్ పరీక్షల్లో ప్రభుత్వ కాలేజి విద్యార్థి ప్రతిభ

గణపవరం: ఇంటర్ ఫలితాల్లో గణపవరం ప్రభుత్వ జూనియర్ కాలేజి విద్యార్థి కె.రవికుమార్ 941 మార్కులతో ప్రతిభ చాటాడని ప్రిన్సిపల్ సీహెచ్ శ్రీనివాసగౌడ్ శుక్రవారం తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సర ఫలితాల్లో 73 మందికి 39 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని చెప్పారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విద్యార్థి కె.రవికుమార్ వెయ్యికి 941 మార్కులతో, కృపాకరరాజు 881 మార్కులతో ప్రతిభ చాటారన్నారు.

ఇంటర్‌లో ఆశాజనక ఫలితాలు

భీమడోలు: నెల వ్యవధిలోనే ఇంటర్ ఫస్ట్, సెకండ్ ఇయర్ ఇంటర్ ఫలితాలను శుక్రవారం ఇంటర్ బోర్డు అధికారులు ప్రకటించారు. భీమడోలులోని శ్రీవేంకటేశ్వర జూనియర్ కళాశాలకు చెందిన 100 మంది విద్యార్థులు ద్వితీయ సంవత్సరం పరీక్షలకు హాజరు కాగా వారిలో 50 మంది పాసై 50 శాతం ఉత్తీర్ణత సాధించారు. ప్రథమ సంవత్సరం విద్యార్థులు 96 మందికి 37 మంది పాసై 38.5 శాతం పాసై అయ్యాయని ప్రిన్సిపల్ వి.నాగేశ్వరరావు తెలిపారు. సెకండ్ ఇయర్ ఎంపీసీలో ప్రథమ స్థానంలో వెయ్యి మార్కులకు బూర్లు అనూష (868), జంగం అనూష (865) మార్కులతో ద్వితీయ స్థానం, ఈతకోట భువనేశ్వరి (836) మార్కులు పొంది తృతీయ స్థానాలను సాధించారని పేర్కొన్నారు. పోలసానిపల్లి అంబేడ్కర్ బాలికల గురుకుల కళాశాలలోని ద్వితీయ ఇయర్‌కు ఎంపీసీ గ్రూపులోని 37 మందికి 29 మంది ఉత్తీర్ణులై 78.3శాతం ఫలితాలు సాధించారు, బైపీసీ గ్రూపులో 38 మందికి 29 మంది పాసై 76.3 శాతం ఉత్తీర్ణులయ్యారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో ఎంపీసీలో 35 మందికి 18 మంది పాసై 51.4 శాతం, బైపీసీలో 36 మందికి 34 పాసై 94.4 పాసైయ్యారని అధికారులు తెలిపారు. ప్రథమ సంవత్సరంలో 435 మార్కులు ఎం.హైమావతి సాధించింది. సెకండ్ ఇయర్‌లో ఎంపీసీలో ఎస్.హారిక (951), బైపీసీలో ఎస్.రక్షిత నాగేశ్వరీ (897) మార్కులు సాధించింది. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అధ్యాపకులు అభినందించారు.

విప్లవాత్మక సంస్కరణలతో ప్రజారంజక పాలన

ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి



ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు



వైఎస్సార్ సీపీలో చేరిన చల్లచింతలపూడి టీడీపీ ఎంపీటీసీ సింహాద్రి పద్మావతి

దెందులూరు: ప్రతి కుటుంబం అభివృద్ధి చెందాలి, సంక్షేమం పొందాలన్న లక్ష్యంతో సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి దీర్ఘకాలిక ప్రణాళికలు, విప్లవాత్మక సంస్కరణలతో ప్రజారంజకపాలన సాగించారని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. చల్ల చింతలపూడి బస్టాండ్ సమీపంలో శుక్రవారం నిర్వహించిన బహిరంగ సమావేశంలో ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి మాట్లాడుతూ వైఎస్సార్ సీపీలో చేరిన ఎంపీటీసీ, 60 కుటుంబసభ్యులను స్వాగతిస్తున్నానన్నారు. ముఖ్యంగా దెందులూరు నియోజకవర్గంలో శాంతి, సామరస్య వాతావరణం, అభివృద్ధి, సంక్షేమం ఎవరి హయాంలో మెరుగ్గా ఉందో ప్రజలంతా గమనించాలని అబ్బయ్యచౌదరి కోరారు. అన్ని పార్టీల సహకారం తీసుకుని ఏదొక రకంగా అందలం ఎక్కాలని, చంద్రబాబు అమలు కాని హామీలిస్తున్నారని ఎద్దేవా చేశారు. ఏలూరు ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. రాబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లను ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరికి, ఎంపీ అభ్యర్థిగా తనను గెలిపించాలని కోరారు.

అశోక్ గౌడ్‌కు అభినందనలు: సీనియర్ నాయకులు చలమోలు అశోక్‌గౌడ్‌ను ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి, ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్ కుమార్ అభినందించారు. గౌడ సామాజిక నాయకుడిగా, పార్టీలో చేరిన వెంటనే చల్లచింతలపూడిలో టీడీపీ ఎంపీటీసీ, 60 కుటుంబాలను వైఎస్సార్ సీపీలో చేరికకు చేర్చడం పట్ల ఆయన్ని అభినందించారు. కార్యక్రమం సర్పంచ్ బైగాని వెంకటేశ్వరమ్మ శ్రీమన్నారాయణ, జెడ్పీటీసీ నిట్టాలీలానవకాంతం గంగరాజు, మండల పార్టీ అధ్యక్షుడు కామిరెడ్డి నాని, మాజీ ఏఎంసీ చైర్మన్ మేకా లక్ష్మణరావు, పార్టీ నాయకులు ఊదరగొండ చంద్రమౌళి, సర్పంచులు యలమర్తి రేవతి రామకృష్ణ, పరసా లక్ష్మీ సుజాత కనకరాజు, మెండెం సంతోష్‌కుమార్, సొసైటీ చైర్మన్లు కొలుసు గణపతిరావు, నల్లూరి వెంకట్రామయ్య (బాబి), కొమ్మిన రాము, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు కోటిపల్లి సురేష్, నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు ఉన్నారు. అనంతరం ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులతో కలిసి నాయకుల ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్, గౌడవీధిలో భారీ ర్యాలీ నిర్వహించారు. చల్లచింతలపూడి గ్రామానికి విచ్చేసిన వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలకు ఘన స్వాగతం పలికారు.

వైఎస్సార్ సీపీలో చేరిన టీడీపీ నేతలు

పెదవేగి : వైఎస్సార్ సీపీలో వరుస చేరికలతో హోరెత్తిస్తున్నారు. శుక్రవారం పెదవేగి మండలం కొండలరావుపాలెం కార్యాలయంలో, దెందులూరు మండల జెడ్పీటీసీ నిట్టా లీలా నవకాంతం, సొసైటీ ప్రెసిడెంట్ పాకలపాటి వాసు, పార్టీ ప్రెసిడెంట్ నిట్టా గాంధీ ఆధ్వర్యంలో, జోగన్నపాలెం టీడీపీ నుంచి సుమారు 33కుటుంబాలు వైఎస్సార్ సీపీలో ఎమ్మెల్యే అబయ్య చౌదరి సమక్షంలో చేరారు. నూతనంగా పార్టీలో చేరిన వారికి ఆయన కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. వైఎస్సార్ సీపీ విజయానికి కృషి చేయాలని వారికి సూచించారు.

గ్రామాల్లో జోరుగా నేను సిద్ధం..మా ఊరు సిద్ధం

పెదవేగి : గ్రామాల్లో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నేను సిద్ధం.. మా ఊరు సిద్ధం కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొంటున్నారు. పెదపాడు మండలం అప్పనవీడులో శుక్రవారం రాత్రి ఏఎంసీ చైర్మన్ అప్పన ప్రసాద్ ఆధ్వర్యంలో గుడిపాడులో సొసైటీ చైర్మన్ అక్కినేని రాజశేఖర్ నేతృత్వంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ఎంపీపీ అప్పన పద్మావతి, ఎంపీటీసీ బుద్దె రామసీత, సర్పంచ్ చిన్నాల ఝాన్సీ, ఎంపీటీసీ మరుమూడి కృపామని, ఘంటశాల ప్రభాకర్, గెద్దం తిరుపతిరావు. మువ్వల వేణు, ఘంటశాల నాగసత్యం, మువ్వల దుర్గారావు, జయమంగళ కేశవ, ఘంటశాల పొన్నయ, పిట్టా సంతోషం, కార్యకర్తలు పాల్గొన్నారు.

వలంటీర్ల మూకుమ్మడి రాజీనామాలు



గుండుగొలనులో వలంటీర్ల రాజీనామాలను కార్యదర్శికి అందజేస్తున్న దృశ్యం



ఎంఎంపురంలో రాజీనామాలు చేసిన వలంటీర్లు



పోలసానిపల్లిలో రాజీనామాలు కార్యదర్శికి అందజేస్తున్న వలంటీర్లు

భీమడోలు: ప్రజా సేవే లక్ష్యంగా పని చేస్తున్న వలంటీర్లపై టీడీపీ కూటమి నేతలు దుష్ప్రచారం చేయడం దుర్మార్గమని వలంటీర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని గుండుగొలను సచివాలయాలు -1, 2, 3 పరిధిలో 41 మంది, పూళ్ల పంచాయతీ పరిధిలోని ఎంఎంపురం సచివాలయం పరిధిలో 11 మంది, పోలసానిపల్లిలో 4, కోడూరుపాడు ముగ్గురు, భీమడోలు 4, కురెళ్లగూడెం, 7, అంబర్‌పేట 6, సూరప్పగూడెం 1 చొప్పున వలంటీర్లు తమ రాజీనామా పత్రాలను సంబంధిత అధికారులకు శుక్రవారం అందజేసారు. ఇప్పటి వరకు వలంటీర్లను తిట్టిపోసి మానసికంగా దెబ్బతిసిన చంద్రబాబు తాను గెలిస్తే వలంటీర్లుకు రూ.10వేల జీతం పెంచుతానని చెబుతున్నారని, అదే కూటమిలోని పవన్ కల్యాణ్ తమపై ఇష్టానుసారంగా అనుచిత వ్యాఖ్యలు చేసి తాను గెలిస్తే వలంటీర్ల వ్యవస్థను రద్దు చేస్తామని, తమపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారన్నారు. ఒకే కూటమిలో ఉన్న ఇద్దరు నేతలు వారికి ఇష్టమెచ్చినట్లు తమపై మాట్లాడుతున్నారని వారన్నారు. ప్రజలకు స్వచ్ఛందంగా సేవలందించే పనిని అప్పగించిన జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి రుణపడి ఉంటామని వారన్నారు.

ఎన్నికల ప్రక్రియలో పీవో విధులే కీలకం



నారాయణపురంలో పీవో, ఏపీవోలకు శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న అధికారులు

ఉంగుటూరు: పోలింగు సమయంలో పోలింగు అధికార్లు, సహాయ అధికార్లు అప్రమత్తంగా పనిచేయాల్సి ఉందని ఉంగుటూరు ఎన్నికల రిటర్నింగు అధికారి ఖాజావల్లి అన్నారు. ఎటువంటి అలసత్వం లేకుండా పీవోలు, ఏపీవోలు పని చేయాలన్నారు. ఉంగుటూరు, నిడమర్రు, భీమడోలు మండలాలకు చెందిన సుమారు 300 మంది ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం శుక్రవారం నారాయణపురంలో నిర్వహించారు. పోలింగు ఆఫీసర్ విధులు, పోలింగు ముందురోజు, అనంతరం నిర్వర్తించాల్సిన విధులు, ఈవోఎంల బాధ్యలు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. తహసీల్దారు శివయ్య ఈవోఎంలు పనితీరు ప్రయోగాత్మకంగా వివరించారు. ఎంఈవో శ్రీనివాసరావు, మాస్టరు ట్రైనర్లు శీతాల సత్యనారాయణ, పెద్దిరాజు, రాంబాబు, హరికృష్ణ శిక్షణ ఇచ్చారు. 300 మందికి శిక్షణనిచ్చారు. శనివారం మరోబ్యాచ్‌కి శిక్షణ ఉంది. పీవో, ఏపీవోలకు సరైన సదుపాయాలు ఉండటంలేదని పెదవి విరుస్తున్నారు.

నామినేషన్ల ప్రక్రియపై అవగాహన సమావేశం

ఉంగుటూరు: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఆర్వో ఖాజావల్లి నామినేషన్లు పక్రియపై అవగాహన సమావేశం నిర్వహించారు. నామినేషన్ల ప్రక్రియలో పాటించాల్సిన నియమనిబంధనలను వివరించారు. ఎన్నికల సహాయ అధికారి వెంకటశివయ్య మాట్లాడుతూ నామినేషన్ సమయంలో సమర్పించాల్సిన 17 రకాల జాబితాను వివరించారు. నాలుగు మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు. వైఎస్సార్ సీపీ నాయకులు పుప్పాల చిన్నబాబు, మరడ మంగరావు, కాంగ్రెస్ నేత హరికుమర్‌రాజు, నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమం సీఎం జగన్‌తోనే సాధ్యం

దెందులూరు: అభివృద్ధి, సంక్షేమం సీఎం జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యపడుతుందని వైఎస్సార్ సీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఘంటా ప్రసాద్ అన్నారు. శుక్రవారం దెందులూరులోని గౌడవీధి, యాదవుల వీధి, తొగర్ల వీధిలో వైఎస్సార్ సీపీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. దెందులూరులో పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు పోకల రాంబాబు జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం గంగరాజు, పార్టీ మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని, నాయకులు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి కొఠారు అబ్బయ్యచౌదరిని, ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్ కుమార్‌కు ఘన విజయం అందించాలని కోరారు. విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయ ట్రస్టు బోర్డు డైరెక్టర్ తొత్తడి వేదకుమారి, సొసైటీ చైర్మన్ కొలుసు గణపతిరావు, ఏఎంసీ డైరెక్టర్ పులిపాటి శ్యామలాదేవి, ఎంపీటీసీ తాళ్ళూరి నాగరాజు, కోఆప్షన్ మెంబర్ తాళ్ళూరి ఆనంద్, జిల్లా కార్యదర్శులు కట్టా ఏసు బాబు, చల్లా మేరి రాజు, సప్పా మురళీ, గొరిపర్తి శ్రీనివాస్, నిట్టా గంగరాజు, కొంగర రత్నకుమార్, తొత్తడి కృష్ణ, ఐనంపూడి రాము, కమ్ముల రవి, గుంపుల ఇస్రాయేలు, బళ్ళ విజయ్‌కుమార్, మాగంటి రాజు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమానికి మద్దతు తెలపాలి



సిద్ధాపురం మాజీ సర్పంచ్ నౌడు జానకిలక్ష్మికి కరపత్రాలు అందిస్తున్న పుప్పాల కన్నబాబు

నిడమర్రు: సిద్ధాపురంలో శుక్రవారం ఎమ్మెల్యే సోదరుడు, మండల బాధ్యుడు పుప్పాల కన్నబాబు ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫ్యాను గుర్తుకి ఓటేసి మరోసారి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించి ప్రజా సంక్షేమానికి మద్దతు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కోడే కాశి, ఎంపీపీ ధనుకొండ ఆదిలక్ష్మి, స్టేట్ యూత్ సెక్రటరీ సంకు నాగేషు, సచివాలయాల మండల కన్వీనర్ నౌడు అచ్యుత రామారావు, మాజీ సర్పంచ్ నౌడు జానకి లక్ష్మి, గ్రామ పార్టీ అధ్యక్షుడు సిరపరపు శ్రీను, వర్రే రామకృష్ణ, వర్రే రామకృష్ణ, గుళ్లిపల్లి శివన్నారాయణ, సిరికి కిరణ్ కుమార్ ఎంపీటీసీలు ముదునూరి త్రివేణి, మర్రిపూడి రత్నకుమారి, బండి రమణ విస్సాకు, దూసనపూడి సత్యనారాయణ, బొక్కా వెంకట లక్ష్మి, ముత్యాల సుబ్బలక్ష్మి, సర్పంచ్‌లు పుప్పాల మెహర్‌కుమార్, పాట్నూరి ఉమా మహేశ్వరరావు, మాజీ ఎంపీపీ బేతు నాని, వైస్ ఎంపీపీ సమయం వీరరాఘవులు తదితరులున్నారు.